# GOVERNMENT DEGREE COLLEGE FOR WOMEN, SRIKALAHASTHI

## DEPARTMENT OF COMMERCE

| Mobile: 9182531846Website: gdcwskht.ac.in Mail:gdcwskhtcmdgmail.com | |
|---|---|
| Name of the Department | COMMERCE |
| Name of the Event Organized | <br>GOVT. NCT OF DELHI, INDIA<br>Cell +91 7993005156<br>VINUKONDA MADHURI<br>Deputy Chairperson (Mahila Wing), Andhra Pradesh State<br>NATIONAL CONSUMER RIGHTS COMMISSION<br>Govt. NCT of Delhi, India Regd. No. DEL-2588/13<br>NITI AAYOG UNIQUE ID NO: DL/2017/0116959 GOVT. OF INDIA<br>Head Office : Plot Number 35, 1st Floor, Jain Nagar, Main 40 Feet Road, Delhi 110081<br>Regd Office : 1439, Old Courts Compound, Kashmere Gate, Delhi-110006<br>South Zone Office : 45-58-5/14, 1st Floor, Narasimha Nagar, Vishakapatnam-530024, A. |
| Title of the event | **"Awareness on Consumer Rights" by NCRC ( National Consumer Rights Commission) Team** |
| Date of the event organized | 22/08/2023 |
| Name of the Coordinator of the event | 1. V. Madhuri (Deputy Chair Person Mahila Wing NCRC A.P<br>2. S. Radhika ( State Organising Secretary)<br>3. N. Venugopal Reddy ( Public Relation Officer)<br>4. T.Bharath Kumar ( State RTI Incharge)<br>5. K. Venkata kishore( State Observer NCRC)<br>6. Y. Koteswara Babu(Deputy Chairman NCRC)<br>7. A. Madhavi (Deputy Chairman NCRC) |
| Class of the participant | Students of I B.Com, II B.Com , I B.A,II B.A |
| No. of participants (Students and Staff) | 90 students; 7 staff members |
| Significance of the event | The day is marked to raise awareness about "Consumer Rights and Responsibilities "as provided in the Constitution of India, Consumer Protection Act, 2013 and other Indian Laws. |

## BRIEF REPORT

The event was hosted by R. Sahithi, Lecturer in Commerce followed by the principal Dr. B . Rajasekhar addressed the event and invited the guest of speakers who belongs to the NCRC ( National Consumer Rights Commission).

Firstly, K. Venkatakishore the State Observer, NCRC gave a talk on importance of Consumer Rights, followed by Radhika ( State Organising Secretary) gave a talk on responsibilities of the Consumer followed by T.Bharath Kumar ( State RTI Incharge) discussed about the consumer claims and how to claim a consumer right when the unfair trade practice has happened. Finally V. Madhuri (Deputy Chair Person Mahila Wing NCRC A.P discuss regarding the Consumer Redressal Forums and the procedure to claim Consumer Rights. Atlast, the vote of thanks was given by the R. Sahithi Lecturer in Commerce

## MEDIA COVERAGE

విశాలాంధ్ర

తిరుపతి జిల్లా





### వినియోగదారుల హక్కులను కాపాడుకుందాం

--- ఎన్ సీఆర్ సీ మహిళా విభాగం డిప్యూటీ ఛైర్ పర్సన్ వినుకొండ మాధురి ---



**విశాలాంధ్ర-శ్రీకాళహస్తి :** వినియోగదారుల హక్కుల పరిరక్షణ కోసం ఎన్ సీఆర్ సీ కృషి చేస్తోందని, వినియోగదారుల హక్కులను కాపాడుకుందామని జాతీయ వినియోగదారుల హక్కుల కమిషను మహిళా విభాగం ఏపీ డిప్యూటీ ఛైర్ పర్సన్ వినుకొండ మాధురి పిలుపునిచ్చారు. శ్రీకాళహస్తి పట్టణంలోని ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో మంగళవారం ఎన్ సీఆర్ సీ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన మాధురి మాట్లాడుతూ వినియోగదారుల హక్కుల పరిరక్షణ కోసం ఎన్ సీఆర్ సీ ఎంతో కృషి చేస్తోందన్నారు. ఇందులో భాగంగానే విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. ఇక ఒక వస్తువుని దేశంలో ఎక్కడ కొని నష్టపోయినా సొంత జిల్లాలోనే ఫిర్యాదు చేయవచ్చన్నారు. ఫోన్ ద్వారా కూడా ఫిర్యాదు చేయొచ్చన్నారు. అది వినియోగదారుడి హక్కు అని మాధవి తెలిపారు. వినియోగదారుల రక్షణ చట్టం మనదేశంలో 1986 డిసెంబర్ 24న అమల్లోకి వచ్చిందన్నారు. అప్పటి నుంచి యేటా డిసెంబర్ 24న జాతీయ వినియోగదారుల హక్కుల దినోత్సవం జరుపుకుంటున్నామన్నారు. సాంకేతికత పెరగడంతో డిజిటల్ లావాదేవీలు, ఆన్‌లైన్ ట్రాన్సాక్షన్లు, టెలి మార్కెటింగ్ తదితరాలు అందుబాటులోకి వచ్చాయన్నారు. వినియోగదారుల కోసం కేంద్ర ప్రభుత్వం పాత చట్టం స్థానంలో 2019లో కొత్త రక్షణ చట్టం రూపొందించిందన్నారు. 2020 జులై 20 నుంచి ఇది అమల్లోకి వచ్చిందన్నారు. ఈ కొత్త చట్టంలో ఈ-కామర్స్ నిబంధనలు తీసుకురావడంతో అమెజాన్, ఫ్లిప్‌కార్ట్ వంటి సంస్థలకు కూడా ఇది వర్తించనుందన్నారు. లాయర్ అవసరం లేకుండా నేరుగా వినియో గదారుడే ఫిర్యాదు చేయొచ్చన్నారు. జిల్లా స్థాయిలో కన్స్యూమర్ ప్రొటెక్షన్ కమిషన్ ఉంటుందన్నారు. వస్తు సేవల్లో లోపాలు జరిగితే ఈ కమిషన్‌లో ఫిర్యాదు చేయొచ్చన్నారు. రూ.5 లక్షలు విలువైన వస్తుసేవల వరకు సంబంధించిన కేసులలో ఎలాంటి కోర్టు ఫీజు చెల్లించనక్కర్లేదన్నారు. చట్ట ప్రకారం కేసు నమోదైన 120 రోజుల్లోపు తీర్పులు వెలువరిస్తారని మాధవి తెలిపారు. జిల్లా వినియోగదారుల కమిషన్ తీర్పుపై అసంతృప్తి ఉంటే రాష్ట్ర కమిషన్‌లో ఫిర్యాదు చేయొచ్చన్నారు. వస్తువు ఎక్కడ కొన్నా సొంత జిల్లాలో ఫిర్యాదు చేయొచ్చన్నారు. దేశంలో ఎక్కడ వస్తువు కొన్నా, ఎక్కడ సేవా లోపం ఉన్నా ఆ వినియోగదారుడు నివసించే చోట అయినా, లేదా ఉద్యోగం చేసే జిల్లా కమిషన్‌లో అయినా ఫిర్యాదు చేయొచ్చన్నారు.. రూ.50 లక్షల విలువైన వస్తుసేవలకు సంబంధించిన కేసుల వరకు జిల్లా స్థాయిలో విచారిస్తారన్నారు. రూ.50 లక్షల నుంచి రూ.2 కోట్ల వరకూ విలువజేసే కేసులను రాష్ట్ర కమిషన్‌లో విచారిస్తారన్నారు. రూ. 2 కోట్ల విలువ కన్నా పైన ఉంటే జాతీయ వినియోగదారుల కమిషన్‌ను ఆశ్రయించాలని ఆమె తెలిపారు. ఆన్‌లైన్‌లో ఫిర్యాదు చేయడానికి యాప్ సౌకర్యం ఉంటున్నారు. వెబ్‌సైట్ బాధితులు ఆన్‌లైన్‌లో కూడా ఫిర్యాదు చేసుకునేందుకు ఈ-దాఖిల్ (హెచ్‌టిటిపిఎస్:// ఇడిఎఎకెహెచ్ఐఎల్.ఎన్ఐసి.ఐఎన్) అనే వెబ్‌సైట్/యాప్ అందుబాటులో ఉందన్నారు. నేషనల్ కన్స్యూమర్ హెల్ప్ లైన్ (ఎన్‌సీహెచ్) మొబైల్ యాప్‌లో కూడా బాధితులు ఫిర్యాదు చేయొచ్చన్నారు. ఫోన్‌లో కూడా ఫిర్యాదు చేయాలంటే... 1915, 1800114000 టోల్ ఫ్రీ నంబర్లకు కాల్ చేసి సమస్య చెబితే వారు జిల్లా స్థాయి కమిషన్‌కు తెలియజేస్తారన్నారు. వస్తువు కొనేటపుడు బిల్లు, ఆన్‌లైన్ పేమెంట్ చేసిన తర్వాత ఇన్‌వాయిస్‌లను, ఐడీలను భద్రపరుచుకోవాల్సి ఉంటుందన్నారు. ఎందుకంటే ఫిర్యాదు సమయంలో వాటిని సమర్పించాల్సి ఉంటుం దన్నారు. వినియోగదారుల కమిషన్ పరిధిలోకి ప్రభుత్వ శాఖలు కూడా వస్తాయన్నారు. ఉదాహరణకు రైలు టికెట్లు రద్దు చేసుకుంటే సంబంధిత డబ్బులు అకౌంట్‌లో పడకపోయినా ఫిర్యాదు చేయొచ్చన్నారు. ఇలాంటి అవకాశాలను వినియోగదారులు వినియోగించుకోవాలని మాధవి కోరారు. ఈ సమావేశంలో ఎన్ సీఆర్ సీ డిప్యూటీ ఛైర్మన్ యల్లంపాటి కోటేశ్వరబాబు, పబ్లిక్ రిలేషన్ ఆఫీసరు వేణుగోపాల్ రెడ్డి, రాష్ట్ర పరిశీలకులు వెంకటకిషోర్, రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి రాధిక, రాష్ట్ర ఆర్టీఐ ఇంచార్జ్ భరత్ కుమార్ నాయుడు ,జిల్లా అధ్యక్షులు శంకర్ సుజిత్, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రాజశేఖర్, పీడీ నరసింహారావు, కామర్స్ అధ్యాపకురాలు సాహితి, కళాశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# PHOTO GALLERY














హక్కులను కాపాడుకుందాం

...దారుల హక్కుల ...స్తోందని జాతీయ ...మహిళా విభాగం ...మాధురి అన్నారు. ...డిగ్రీ కళాశాలలో అవగాహన కార్య...ంగా ఆమె మాట్లా... ...రిరక్షణపై విద్యార్థు...స్తున్నామన్నారు. కార్యక్రమంలో ఎన్సీఆర్సీ డిప్యూటీ చైర్మన్ కోటే ...కిషోర్, రాధిక, భరత్‌కుమార్‌నాయుడు, శంకర్, సుజిత్, ప్రిన్సి...యరావు, సాహితి, కళాశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న వినుకొండ మాధురి



వినియోగదారుల హక్కులను కాపాడుకుందాం

– ఎన్‌సీఆర్‌సీ మహిళా విభాగం డిప్యూటీ చైర్ పర్సన్ వినుకొండ మాధురి

శ్రీకాళహస్తి, ఆగష్టు 22(ఆర్బిట ఎక్స్‌ప్రెస్ ప్రతినిధి పెంచలయ్య ):

సంస్థలకు కూడా ఇది వర్తించనుందన్నారు. లాయర్ అవసరం లేకుండా నేరుగా వినియోగదారుడే ఫిర్యాదు చేయొచ్చన్నారు. జిల్లా స్థాయిలో కన్స్యూమర్ ప్రొటెక్షన్ కమిషన్ ఉంటుందన్నారు. వస్తు సేవల్లో లోపాలు జరిగితే ఈ కమిషన్‌లో ఫిర్యాదు చేయొచ్చన్నారు. రూ.5 లక్షలు విలువైన వస్తుసేవల వరకు సంబంధించిన కేసులలో ఎలాంటి కోర్టు ఫీజు చెల్లించనక్కర్లేదన్నారు. చట్ట ప్రకారం కేసు నమోదైన 120 రోజుల్లోపు తీర్పులు వెలువరిస్తారని మాధవి తెలిపారు. జిల్లా వినియోగదారుల కమిషన్ తీర్పుపై అసంతృప్తి ఉంటే, రాష్ట్ర కమిషన్‌లో ఫిర్యాదు చేయొచ్చన్నారు. దేశంలో ఎక్కడ వస్తువు కొన్నా, ఎక్కడ సేవా లోపం ఉన్నా ఆ వినియోగదారుడు నివసించే చోట అయినా, లేదా ఉద్యోగం చేసే జిల్లా కమిషన్‌లో అయినా ఫిర్యాదు చేయొచ్చన్నారు.. రూ.50 లక్షల విలువైన వస్తుసేవలకు సంబంధించిన కేసుల వరకు జిల్లా స్థాయిలో విచారిస్తారన్నారు. రూ.50 లక్షల నుంచి రూ.2 కోట్ల వరకు విలువజేసే కేసులను రాష్ట్ర కమిషన్‌లో విచారిస్తారన్నారు. రూ. 2 కోట్ల విలువ కన్నా పైన ఉంటే జాతీయ వినియోగదారుల కమిషన్‌ను ఆశ్రయించాలని ఆమె తెలిపారు. ఆన్‌లైన్‌లో ఫిర్యాదు చేయడానికి యాప్ సౌకర్యం ఉందన్నారు. వెబ్‌సైట్